# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 21-05-2026** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

**1) శాంతియుత జీవనానికి ఆధ్యాత్మికత అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**

**2) ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు.**

**3) పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు.**

**4) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**

==========================

అభివృద్ధితో పాటు శాంతియుత జీవనానికి ఆధ్యాత్మికత అవసరమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కర్ణాటకలోని బెంగళూరులో నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నిన్న పాల్గొని ప్రసంగించారు. ఒత్తిడి లేని సమాజం, హింసలేని ప్రపంచం కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రపంచ రాజకీయ పరిస్థితుల ప్రభావంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని, ఇలాంటి సమయంలో ఆధ్యాత్మిక సంస్థల పాత్ర ఎంతో కీలకమని ముఖ్యమంత్రి పేర్కొంటూ....

వాయిస్.30.. సెకన్లు

--------------------------

తీవ్రమైన వడగాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశిస్తూ.... నిన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగినంతగా అందుబాటులో ఉంచాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. వడదెబ్బకు గురై ఆసుపత్రులకు వచ్చే

వారికి వెంటనే వైద్యసాయం అందించాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

---------------------------

పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పర్యావరణ పరిరక్షణ నిర్వహణతో పాటు శబ్ద కాలుష్య నియంత్రణలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ సూచించారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధికి పరిశ్రమలతో పాటు... ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కూడా ముఖ్యమని పేర్కొన్నారు. జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం – నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద రాష్ట్రానికి కేటాయించిన నిధులను సమర్ధంగా వినియోగించి గాలి నాణ్యత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.

---------------------------

ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు ఇవ్వాలని మంత్రి నారాయణ కోరారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కేంద్రానికి నివేదిక సమర్పించామని చెప్పారు. రైట్స్ నివేదిక ఆధారంగా అనుమతులు జారీ చేసి ప్రాజెక్టులు త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని కేంద్రానికి మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు.

---------------------------

ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుని రెవెన్యూ శాఖ అధికారులు సమర్థంగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. రెవెన్యూ శాఖకు కొత్తగా నియమితులైన 25 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు –ఏఎస్ఓలు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రిని నిన్న కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఏఎస్ఓలను మంత్రి అభినందించారు. ఉద్యోగ బాధ్యతల్లోనూ అదే కృషితో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు అమలు చేసిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధించామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత సైకిళ్లను మంత్రి నిన్న పంపిణీ చేశారు. “తల్లికి వందనం” పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షలకు పైగా విద్యార్థుల చదువుకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..30.. సెకన్లు

---------------------------

తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతీ నది అంత్య పుష్కరాలు ఈరోజు నుంచి ప్రారంభమైయ్యాయి. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహినిగా సరస్వతీ నది ప్రవహిస్తుందని విశ్వసించే ప్రాంతంగా కాళేశ్వరం

ప్రసిద్ధి చెందింది. పుష్కరాలను కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం 30 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయి ఏర్పాట్లు చేసింది.

తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సరస్వతీ నదీ అంత్య పుష్కరాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.

--------------------------

ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం – ఏపీఎన్ఆర్టీ ద్వారా ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఏపీఎన్ఆర్టీ కార్యాలయంలో తెలంగాణ ఎన్నారై సలహా కమిటీ సభ్యులు మంత్రితో నిన్న సమావేశమయ్యారు. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మంత్రి వారికి వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రవాసాంధ్రులకు అత్యవసర సహాయం, సమస్యల పరిష్కారం, సురక్షిత విదేశీ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు అందిస్తున్న సేవలు, మోసపూరిత మధ్యవర్తులపై తీసుకుంటున్న చర్యలను తెలంగాణ కమిటీ అధ్యయనం చేసింది.

--------------------------

దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లో రానున్న మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి నారాయణ తెలియజేస్తూ,

వాయిస్ ..25..సెకన్లు

--------------------------

కార్మికుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ తెలిపారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన శ్రమ శక్తి, ఉత్తమ యాజమాన్య పురస్కారాల కార్యక్రమంలో మంత్రి నిన్న పాల్గొన్నారు.

====================